TIMES OF VARTHA (20-12-23)ffF_times of varha main (13-2).qxd 12/20/2023 6:00 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | బుధవారం, 19 - డిసెంబర్- 2023 | సంపుటి : 16 | సంచిక : 167 | పేజీలు 06 | వెల : 6/-

ఎలా ముందుకెళ్దాం?

ఢిల్లీలో సీఎం సమాలోచనలు

కేసీ వేణుగోపాల్‌తో రేవంత్ భేటీ

మంత్రివర్గ విస్తరణ, ఎమ్మెల్సీ, లోక్‌సభ, నామినేటెడ్ పదవులపై చర్చ

ఢిల్లీలో ఉమ్మడి ఆస్తులు, తెలంగాణ భవన్ నిర్మాణంపై ఆర్సీతో సమీక్షా సమావేశం

మంత్రి పదవుల కోసం అధిష్టానం చుట్టూ ఎమ్మెల్యేల ప్రదక్షిణలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మంత్రివర్గ విస్తరణ, ఎమ్మెల్సీల ఎంపిక, లోక్‌సభ స్థానాలు, నామినేటెడ్ పదవులపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ అధిష్టానంతో సమాలోచనలు చేశారు. మంత్రివర్గ విస్తరణ, సుదీర్ఘ కాలంగా పార్టీకి సేవలందిస్తోన్న వారిని ఎంపిక చేయడంలో ఎలా ముందుకెళ్దామనే అంశంపై ముఖ్య నేతల సూచనలు తీసుకున్నారు. ఢిల్లీ పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీ బిజీగా గడిపారు. మంగళవారం మధ్యాహ్నం 12:30 నిమిషాలకు ఢిల్లీ చేరుకున్న రేవంత్ రెడ్డి నేరుగా లోధి రోడ్‌లోని ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ(సంస్థాగత) కేసీ వేణుగోపాల్ నివాసానికి వెళ్లారు. దాదాపు 15 నిమిషాల పాటు కేసీ వేణుగోపాల్‌తో సీఎం భేటీ అయ్యారు. ఈ భేటీలో భాగంగా పొలిటికల్ అడ్వైజరీ కమిటీ(పీఏసీ)లో తీసుకున్న నిర్ణయాలను కేసీ వేణుగోపాల్‌కు రేవంత్ రెడ్డి వివరించారు. అలాగే ఈ నెల 28 నుంచి అమలు చేయాలని యోచిస్తోన్న మరో రెండు గ్యారెంటీల వివరాలను తెలిపారు. కొత్త ఏడాది కానుకగా వీటిని ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్టు చెప్పారు. అలాగే మిగిలిన క్యాబినేట్ బెర్త్‌లు, ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక, నామినేటెడ్ పదవులపై చర్చించినట్టు సమాచారం. అయితే ప్రభుత్వాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేలా మంత్రివర్గంలో కొత్త వారికి చోటు, ఎమ్మెల్సీల ఎంపిక నిర్ణయాన్ని రేవంత్ రెడ్డికే అప్పగిస్తూ అధిష్టానం ఫ్రీ హ్యాండ్ ఇచ్చినట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఇదే విషయాన్ని రేవంత్ రెడ్డికి కేసీ వేణుగోపాల్ తెలిపినట్టు సమాచారం. అనంతరం ఢిల్లీలో తెలంగాణ సీఎంకు అధికారికంగా కేటాయించిన తుగ్లక్ రోడ్ 23 నివాసానికి వెళ్లారు. తొలిసారి ఈ ఇంటిని సందర్శించిన సీఎం, పలు మరమ్మతులకు సూచనలు చేసినట్టు తెలిసింది. అలాగే తుగ్లక్ రోడ్‌లో ఎంపీలకు ఇచ్చే విందు ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి యమునా బిల్డింగ్‌లోని తొమ్మిదో ఫ్లోర్ లోని ప్రస్తుత నివాసానికి చేరుకొని,

మిగతా 6లో..

నకిలీ హామీలు..

నకిలీ నేతలు

సిద్ధరామయ్య వీడియోపై కేటీఆర్ స్పందన

డిసెంబర్ 9లోగా అమలు చేస్తామన్న ఆరు గ్యారంటీలేవీ?

కర్ణాటక తరహాలో ఇక్కడా హుళక్కేనా? అంటూ ఎద్దేవా

కేటీఆర్ పోస్టుపై ప్రతిస్పందించిన సిద్ధరామయ్య కౌంటర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నకిలీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నేతలు కూడా నకిలీయేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు. డిసెంబర్ 9లోగా నెరవేరుస్తామన్న ఆరు గ్యారెంటీ ల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఎన్ని కల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు డబ్బులు లేవని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య చెప్పినట్లుగా వైరల్ అవుతున్న వీడియోపై కేటీఆర్ మంగళవారం 'ఎక్స్'లో స్పందించారు. తాజాగా తెలంగాణలో నూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇక్కడ కూడా సిద్ధరామయ్య తరహాలోనే చెబుతుందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. అయితే కేటీఆర్ పోస్టుపై సిద్ధరామయ్య ప్రతిస్పందించారు. 'బీజేపీ నకిలీ వీడియోలు సృష్టిస్తుంది. దానిని మీరు ప్రాచుర్యంలో పెడతారు. అందుకే బీజేపీకి బీఆర్ ఎస్ పార్టీ బీ టీమ్ అనేది..'అంటూ ధ్వజమెత్తారు.

కాంగ్రెస్ కనీస అధ్యయనం చేసినట్టు లేదు: కేటీఆర్

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సాకుగా చూపుతున్న కాంగ్రెస్ పార్టీ.. ఎన్నికల్లో హామీ ఇవ్వడానికి ముందు కనీస అధ్యయనం కూడా చేసినట్టు లేదని కేటీఆర్ తొలుత 'ఎక్స్'లో విమర్శించారు. ప్రజలను మోసగించేలా కాంగ్రెస్ అబద్ధపు హామీలి వ్వడం వల్లే తమ పార్టీ ఎన్నికల్లో ఓడిపోయిందన్నా రు. రైతులు, కౌలు రైతులు, రైతు కూలీలకు ఇచ్చిన రైతు భరోసా హామీ ఏమైందని నిలదీశారు. రూ.2 లక్షల వరకు వ్యవసాయ రుణాల మాఫీ, రూ.4 వేల ఆసరా పింఛను, రూ.500కే గ్యాస్ సిలిండర్, ప్రతి మహిళకు రూ.2,500 మాటేమిటని ప్రశ్నించా రు. అధికారంలోకి రాగానే తొలి కేబినెట్ సమావేశంలోనే మెగా డీఎస్సీపై ప్రకటన చేస్తామని, ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ నుంచి..వాటిపై ఎలాంటి ప్రకటన ఎందుకు

మిగతా 6లో..

రాష్ట్రంలో కరోనా కలకలం

రోగులకు చికిత్స అందించేందుకు ఆసుపత్రుల్లో ఏర్పాట్లు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

దేశంలో కొవిడ్ కొత్త వేరియంట్ జెఎన్1 కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. అన్ని రాష్ట్రాల్లో నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించింది. కేరళలో ఇప్పటికే కొత్త వేరియంట్ కేసులు నమోదు కాగా, తెలంగాణ లోనూ వారం రోజుల వ్యవధిలో ఐదు కరోనా పాజిటివ్ కేసులు నమోదైనట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలో కొవిడ్ కేసులు నమోదవుతున్నందున ప్రభుత్వం అప్రమత్తమయింది. కరోనా చికిత్సలకు

నోడల్ కేంద్రంగా ఉన్న గాంధీ ఆస్పత్రిలో ఇప్పటికే అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయి. ఎప్పుడు రోగులు వచ్చినా చికిత్సలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. గాంధీలో సాధారణ రోగుల కోసం 30

మిగతా 6లో..

20 మంది ఐపిఎస్‌ల బదిలీ

డిజిపిగా రవి గుప్తా కొనసాగింపు

అంజనీ కుమార్, సివి ఆనంద్‌లకు పోస్టింగ్స్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో భారీగా ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల బదిలీలు జరుగుతున్నాయి. తాజాగా మంగళవారం 20 మంది సీనియర్ ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. తెలంగాణ డిజిపిగా రవిగుప్తాను కొనసాగిస్తూ, ఇటీవల ఇసి వేటు వేసిన అంజనీ కుమార్, సివి ఆనంద్‌లకు కూడా పోస్టింగ్స్ ఇచ్చింది. తెలంగాణ డిజిపిగా రవిగుప్తా, ఎసిబి డిజిగా సీవీ ఆనంద్, జైళ్ల శాఖ డిజిగా సౌమ్యా మిశ్రా, రోడ్ సేఫ్టీ డిజిగా అంజనీ కుమార్, సెంట్రల్ జోన్ డిసిపిగా శరత్ చంద్ర , అప్పా డైరెక్టర్‌గా అభిలాష్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ డైరెక్టర్‌గా కమలాసన్ రెడ్డి, టిఎస్‌పిఎస్‌సి డిజిగా అనిల్ కుమార్, రైల్వే డిజిగా మహేష్ భగవత్, హెూంగార్డ్ ఐజీగా స్టీఫెన్ రవీంద్ర, పోలీస్ హౌసింగ్ బోర్డ్ అడిషనల్ డైరెక్టర్‌గా ఎం రమేష్, సిఐడి చీఫ్‌గా శిఖా గోయల్, ఎస్‌ఐబీ చీఫ్‌గా సుమతి, సిఐడి డిఐజిగా రమేష్ నాయుడు, కార్ హెడ్ క్వార్టర్స్ జాయింట్ సిపిగా సత్యనారాయణ,పోలీస్ హౌసింగ్ బోర్డ్ ఎండిగా రాజీవ్ రతన్, మల్టీజోన్ ఐజీగా

మిగతా 6లో..

స్టార్క్ రూ.24.75కోట్లు

ఐపీఎల్ వేలం చరిత్రలో అత్యధిక ధర

కోల్‌కతా నైట్‌రైడర్స్ సొంతం

దుబాయ్: ఆస్ట్రేలియాకే చెందిన సీనియర్ ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ ఐపిఎల్ చరిత్రలో అత్యంత ఖరీదైన ఆటగాడిగా సరికొత్త రికార్డు నెలకొల్పాడు. మినీ వేలంలో స్టార్క్‌ను కోల్‌కతా నైట్‌రైడర్స్ ఫ్రాంచైజీ కనీవినీ ఎరుగని రీతిలో రూ.24.75 కోట్లకు కొనుగోలు చేసింది. దీంతో గతంలో ఐపీఎల్‌లో ప్యాట్ కమిన్స్(రూ.20.5 కోట్లు) రికార్డును స్టార్క్ బద్ధలు కొట్టాడు. రూ.2 కోట్ల కనీస ధర ఉన్న ఈ యార్కర్ కింగ్ కోసం కోల్‌కతా నైట్ రైడర్స్, గుజరాత్ టైటాన్స్ చివరి వరకు పోటీపడ్డాయి. కానీ, చివరకు కోల్‌కతా భారీ ధరకు స్టార్క్‌ను కొనుగోలు చేసింది. న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ డారిల్ మిచెల్ రూ.14 కోట్లతో మూడో స్థానంలో ఉన్నాడు. టీమిండియా సీనియర్ పేసర్ ఉమేశ్ యాదవ్‌ను రూ.5.8 కోట్లతో గుజరాత్ టైటాన్స్ చేజిక్కించుకుంది. ఉమేశ్ కనీస ధర రూ.2 కోట్లు. అనూహ్య రీతిలో వెస్టిండీస్ పేసర్ అల్జారీ జోసెఫ్ కోసం ఫ్రాంచైజీలు విపరీతంగా పోటీపడ్డాయి. అతడి కనీస ధర రూ.కోటి కాగా చివరికి అతడిని రూ.11.5 కోట్లకు . రాయల్ . ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) దక్కించుకుంది. అల్జారీ జోసెఫ్ గత కొన్ని సీజన్లుగా ఐపిఎల్‌లో ఆడుతున్నా గొప్పగా బౌలింగ్ ప్రదర్శన చేసిందేమీ లేదు. అయినా అతడికి కళ్లు చెదిరే ధర లభించడం విశేషం. టీమిండియా టెస్టు జట్టు వికెట్ కీపర్ కేఎస్ భరత్ ది విచిత్రమైన గాథ.

మిగతా 6లో..

మరో 49 మంది ఎంపీల సస్పెన్షన్

అప్రజాస్వామికంలో ఆల్‌టైం రికార్డ్

విపక్షాల మండిపాటు

ఈ సెషన్‌లో మొత్తం 141 మందిపై వేటు

భారత పార్లమెంటు చరిత్రలో ఇదే తొలిసారి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అప్రజాస్వామిక చర్యల్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆల్ టైమ్ రికార్డు సృష్టించింది. ప్రజావాణిని వినిపించే ప్రతిపక్షాల సభ్యులను పార్లమెంటు నుంచి గెంటివేసి తన మంద బలంతోనే సమావేశాలను కొనసాగించింది. ప్రజాస్వామ్య మందిరాలుగా పరిగణించి చట్టసభల్లో సమాలోచనలు, సమగ్ర చర్చ జరగాలంటే ప్రతిపక్షాల ప్రాతినిధ్యం అవశ్యం. కానీ మోడీ సర్కార్ ప్రతిపక్ష సభ్యులు సభలో ఉన్నా.. లేకపోయినా గంపగుత్తగా సస్పెన్షన్ వేటు వేస్తూ నిరంకుశత్వాన్ని చాటుకుంటోంది. పార్లమెంటు భద్రతతో సహా దేశ ప్రజానీకం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చకు పట్టుబట్టినదే తడవుగా సదరు సభ్యులపై మోడీ సర్కార్ వేటు వేస్తూ వచ్చింది. ఇదే క్రమంలో లోక్‌సభలో మంగళవారం 49 మంది ప్రతిపక్షాల సభ్యులపై సస్పెన్షన్ విధించారు. సోమవారం వేటు పడ్డ 78 మంది. అంతకుముందు 14 మందితో కలిపి ఈ శీతాకాల సమావేశాల్లో మొత్తంగా 141 మంది సభ్యులు సస్పెన్షన్‌కు గురయ్యారు. భారత పార్లమెంటు చరిత్రలో ఇంత పెద్ద సంఖ్యలో ఒక సెషన్‌లో సభ్యులు సస్పెన్షన్‌కు గురికావడం ఇదే తొలిసారి. మంగళవారం సస్పెన్షన్‌కు గురైనవారిలో ఎన్‌సీపీ నేత సుప్రియా సూలే, కాంగ్రెస్‌కు చెందిన శశిథరూర్, మనీష్ తివారీ, జమ్ముకాశ్మీర్ నేత ఫరూఖ్ అబ్దుల్లా కూడా ఉన్నారు. పార్లమెంటులో చోటుచేసుకున్న భద్రత వైఫల్యంపై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా సమాధానం చెప్పాలని, సోమవారం సస్పెండ్ అయిన ఎంపీలపై సస్పెన్షన్ ఎత్తివేయాలని 'ఇండియా' ఫోరానికి చెందిన సభ్యులంతా మంగళవారం సభ ప్రారంభమవ్వగానే ముక్తకంఠంతో పట్టుబట్టారు. దీనిపై సమాధానం చెప్పేందుకు సాహసించలేని మోడీ సర్కార్

నిలదీసిన ఎంపీలందరిపైనా 'ప్రవర్తనా నియమావళి' ఉల్లంఘన కింద సస్పెండ్ చేసింది. ఈ శీతాకాల సమవేశాల మొత్తానికి 49 మందినీ సస్పెండ్ చేస్తున్నట్టు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు.

మిగతా 6లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 19-12-2023

కలెక్టర్ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బోధన్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల శాసనసభ్యులు ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి మంగళవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును కలిశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ వద్దకు చేరుకున్న ఎమ్మెల్యేలను జిల్లా పాలనాధికారి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. కలెక్టర్ తో భేటీ సందర్భంగా తమతమ నియోజకవర్గాలలో నెలకొని ఉన్న ఆయా అంశాలపై ఎమ్మెల్యేలు చర్చించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పి. యాదిరెడ్డి, పోలీసు అధికారి అడిషనల్ డిసిపి జయరాం తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామసించిన పి.వి.ఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

ఆర్మూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి, ఇటీవల మరణించిన కుటుంబాలను, నిజాంసాగర్ కెనాల్ మాజీ ఛైర్మెన్ యాళ్ల సాయిరెడ్డి తో కలిసి పరామసించారు.ఆలూర్ గ్రామానికి చెందిన కాంగ్రేస్ నాయకులు మల్లేష్ గౌడ్, ఇటీవల గుండెపోటుతో మరణించడము వలన, అలాగే కుద్వాన్ పూర్ గ్రామానికి చెందన యూత్ నాయకులు బైండ్ల ప్రశాంత్ తండ్రి రోడ్డుప్రమాదంలో గాయపడముతో, కోలుకొండ హన్మాండ్లు చిన్నకొడుకు మరణించడముతో వారి ఇంటికి వెళ్లి పరామశించారు. కార్యక్రమములో వీరితో పాటు నందిపేట్ మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు మందమహిపాల్, మండల నాయకులు ఇంద్రుడు, కుద్వానపూర్ గ్రామ నాయకులు తుక్కన్న,మహేష్, ముజ్జు,శ్రీనివాస్, బైండ్ల మనోజ్, నజీర్, గంగాధర్,చింరాజ్ పల్లి ఎంపీటీసీ శ్రీనివాస్, ఉదయ్ ముత్యం,తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో రాజ్యాంగ రక్షణపై అవగాహన కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి శివారులోని తెలంగాణారాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల,కళాశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు రాజ్యాంగం మౌళిక నిర్మాణం, సెక్యూలరిజం, ప్రాథమిక విధుల్లో 51ఏహెచ్ లో ఉన్న శాస్త్రీయ దృక్పథం అనేఅంశాలపై అవగాహన కల్పిస్తూ వారిని చైతన్యపరిచేందుకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నర్రా రామారావు మాట్లాడుతూ.నేటి సమాజంలో రాజ్యాంగాన్ని రక్షించు కోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క భారతీయునిపై ఉందని, ప్రిఅంబుల్ పై అవగాహన కల్గి అందులో ఉన్న మౌళిక అంశాలపై వివరించడం జరుగుతుందని అన్నారు.గొప్పఆశయాలతో తయారైన రాజ్యాంగంపై కులపరంగా కానీ, మతపరంగా గానీ మౌడ్యాల పేరున గానీ దాడులు జరుగుతూ తిరిగి పాతకాలం పద్ధతుల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. సమాజంలో 70శాతం మందికి రాజ్యాంగం పై సరైన అవగాన లేదని వారిని చైతన్యం చేసేందుకు జనావిజ్ఞాన వేదిక కంకణం కట్టుకొందని అన్నారు. రాజ్యాంగం విలువలు అనేవి రేపటి తరానికి తెలియజేయాలనీ, దాని విలువలు కాపాడడానికి జనావిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్కూల్లు, కాలేజీల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నర్సిములు, సుహాసిని రెడ్డి, నాగరాణి, మాధురి, శంకర్ గౌడ్, బాబుకిరణ్, విద్యార్థులు ఉన్నారు.

కుటుంబ నియంత్రణ ఆపరేషన్ విజయవంతం

జిల్లా వైద్యాధికారి సూదర్శనం...

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

బోధన్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం పురుషులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ లను విజయవంతంగా చేపట్టడం జరిగిందని జిల్లా వైద్యాధికారి సూదర్శనం వెల్లడించారు.ఈమేరకు బోధన్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పురుషులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి సూదర్శనం మాట్లాడుతూ... కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న వ్యక్తి రెండు గంటల్లోనే ఇంటికి వెళ్ళవచ్చునని అన్నారు.ఎప్పటిలాగే తమ రోజువారి పనులను నిర్వహించుకోవచ్చునని ఆయన తెలిపారు. బోధన్ లో మంగళవారం 7గురికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ లు నిర్వహించామన్నారు.ఈకార్యక్రమంలో ఉప వైద్యాధికారిణి విద్య,హెచ్ఈవో రవి,పిహెచ్ఎన్ నిర్మల,హెచ్ఎన్ యాదమ్మ,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే విజయం తథ్యం

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలో కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

దివ్యాంగులు ఏ రంగంలోనూ ఎవరికి తీసిపోరని, ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే ప్రతి ఒక్కరూ అనుకున్న లక్ష్యాలను సాధించి విజయాలను సొంతం చేసుకోగలుగుతారని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఉద్బోధించారు. జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకను నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు, అర్బన్ శాసన సభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, నగర మేయర్ దండు నీతూ కిరణ్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., ఆయా రంగాల్లో దివ్యాంగులు ప్రదర్శిస్తున్న ప్రతిభా పాటవాలను గుర్తు చేస్తూ వారిని కొనియాడారు. విద్యా, రాజకీయ రంగాలతో పాటు క్రీడలు, ఉన్నత ఉద్యోగాలు, వ్యాపారాలు ఇలా ఏ రంగంలో చూసినా దివ్యాంగులు సమాజంలోని సకలాంగులకు ఎంతమాత్రం తీసిపోకుండా తమ ప్రతిభను చాటుకుంటున్నారని, పైపెచ్చు కొంతమంది నైపుణ్యాల ప్రదర్శనలో ఒకింత ముందంజలో ఉంటున్నారని ప్రశంసించారు. ఇదే స్ఫూర్తిని కనబరుస్తూ మరింత ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని, తద్వారా అనేక అద్భుతాలు ఆవిష్కరించాలని ఆకాంక్షించారు. శారీరక లోపం విజయ సాధనకు ఎంతమాత్రం అడ్డంకి కాదని, మానసిక దృఢత్వంతో ఆత్మ విశ్వాసాన్ని ఆయుధంగా మల్చుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రంగాల్లో దివ్యాంగులకు చేయూతను అందిస్తున్నాయని, ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. ఎలక్షన్ కమిషన్ సైతం ఇటీవల జరిగిన ఎన్నికల సందర్భంగా దివ్యాంగుల కోసం పోలింగ్ కేంద్రాలలో వీల్ ఛైర్స్, ర్యాంపులు, ప్రత్యేక బ్యాలెట్ పేపర్లు వంటి సదుపాయాలను అందుబాటులో ఉంచిందని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలు, ఉద్యోగ నియామకాల్లో దివ్యాంగులకు సముచిత ప్రాధాన్యత దక్కేలా జిల్లా యంత్రాంగం తరపున కృషి చేస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. దివ్యాంగులకు ఉద్దేశించిన పథకాలు, వారి హక్కుల గురించి విరివిగా ప్రచారం చేసేలా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆయా శాఖల్లో ఖాళీల భర్తీ కోసం చేపట్టే ఉద్యోగ నియామకాల్లోనూ దివ్యాంగులకు అవకాశం కల్పించేందుకు ప్రత్యేక నోటిఫికేషన్ వెలువరించాలని దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు చేసిన అభ్యర్థనపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. త్వరితగతిన సదరం సర్టిఫికెట్ల జారీ కోసం స్లాట్ల సంఖ్యను పెంచుతామన్నారు. దివ్యాంగులు ఎంతమాత్రం అధైర్య పడవద్దని, ప్రభుత్వ యంత్రాంగం వారికి వెన్నుదన్నుగా ఉంటుందని కలెక్టర్ భరోసా కల్పించారు.దివ్యాంగులకు అండగా ఉంటాం.. ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ.., దివ్యాంగులకు అండగా ఉంటానని అన్నారు. వారికి మౌలిక వసతులు, విద్య, వైద్య సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను కోరారు. దివ్యాంగులను చిన్నచూపు చూడకుండా ప్రతిఒక్కరు వారికి చేయుతగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన దివ్యాంగులను శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలు బహూకరించారు. అలాగే దివ్యాంగులకు సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను సత్కరించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆలపించిన గేయాలు ఆహూతులను అలరింపజేశాయి. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు సూదం లక్ష్మి, డీఆర్డీఓ చందర్, డీడబ్ల్యూఓ రసూల్ బీ, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్, స్నేహ సొసైటీ కార్యదర్శి సూరి సిద్దయ్యతో పాటు దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల బాధ్యులు, అధిక సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు.

శ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజలో పాల్గొన్న ఎల్లారెడ్డి శాసనసభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

ఎల్లారెడ్డి మండల కేంద్రంలో శ్రీ అయ్యప్ప స్వామి పడి పూజలో సోమవారం ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్ మోహన్ రావు పాల్గొ న్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ 41 రోజులు ఎంతో భక్తి శ్రద్ధలతో ధరించే అయ్యప్ప స్వామీ మాల ఎంతో పవిత్ర మైనదన్నారు. అయ్యప్ప స్వామి దీవెనలు ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజలపై ఉంటాయన్నారు. గత సంవత్సరం కూడా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న విషయాన్నీ గుర్తు చేసారు. అయ్యప్ప స్వామి నాపై కరుణించి నన్ను శాసనసభకు ఎంపిక చేసారన్నారు. రాబోయే రోజుల్లో అయ్యప్ప స్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేసుకుందా మన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి అయ్యప్ప స్వాములు,అయ్యప్ప భక్తులు,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

జిల్లా కార్యాలయంలో ఎస్పీ సింధు శర్మ పత్రిక సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి సబ్ డివిజన్ పోలీస్ అధికారులతోజిల్లా ఎస్పీ సింధు శర్మ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. కామారెడ్డి సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో జిల్లా పోలీసు అధికారి నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. డివిజన్ లో జరుగుచున్న నేరాల వివరాలు తెలుసుకొని కేసుల యొక్క ఫైళ్లను పరిశీలించారు. ప్రతి ఒక్క పోలీస్ అధికారి అంకిత భావంతో విధులు నిర్వహించాలని తమ దగ్గరికి వచ్చే ప్రతి ఫిర్యాదును కూడా అతి త్వరగా చర్యలు తీసుకోని పరిష్కారం తెలియజేశారు. ఎక్కువ మొత్తంలో కేసులు రాజీ మార్గం ద్వారా లోక్ అదాలత్ కోర్ట్ లో పరిష్కారం అయ్యే విదముగా అందరు క్రుషి చేయలని తెలిపారు.ఈ సమావేశంలో డిసిఆర్ బి డిఎస్పి మదన్ లాల్, కామారెడ్డి డిఎస్పీ ఆర్. ప్రకాష్, ఎస్ బి ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, కామారెడ్డి పట్టణ సీఐ, కామారెడ్డి రూరల్ సీఐ, బిక్నూర్ సిఐ, కామారెడ్డి సబ్ డివిజనల్ ఎస్ఐలు హాజరయ్యారు.

దివ్యంగులకు ఇబ్బంది పెట్టకుండా వారి సమస్యలను తీర్చాలి

అర్బన్ శాసనసభ్యులు దన్పాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

దివ్యాంగుల కోసం ఎటువంటి ఇబ్బందులు పెట్టకుండా వారికి తగిన సౌకర్యాలు కల్పించాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవ సందర్భంగా రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో జిల్లా మహిళా శిశు దివ్యంగుల, వయో వృదుల సంక్షేమ శాఖ నిర్వహించిన వేడుకలలో అర్బన్ శాసనసభ్యులు దన్పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్బన్ శాసనసభ్యులు దన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ వికలాంగులకు భగవంతుడు అంగవైక్యలం ఇచ్చిన కానీ మానసికంగా మీరు చాలా ఉత్సవ వంతులు ప్రంపంచంలో అనేక మంది మేధావులు దివ్యంగులు ఉన్నారని, వికలాంగులకు కావలసిన మాలిక సదుపాయాలు, విద్య, వైద్యం పై ప్రతేక్ష దృష్టి పెట్టాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో వారికీ వికలాంగులకు ఏ అవసరం ఉన్న అండగా ఉండాలని అధికారులను ఆయన కోరారు. దివ్యంగులకు ఇంకా ఏమైనా అవసరం ఉంటే నా ట్రస్ట్ దన్పాల్ లక్ష్మి భాయ్ విట్టల్ గుప్తా చారిట్రబుల్ ట్రస్ట్ నుంచి కూడా సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. మీరు అన్ని రంగాల్లో రాణించి ఉన్నంత స్థానంలో ఉండాలని మనసారా కోరుకుంటున్నానని ఆశీర్వదించారు. దయచేసి మీకు ఎటువంటి ఇబ్బంది ఉన్న వెంటనే సంప్రదించాలన్నారు. అదే విదంగా సదరం సరిఫికెట్ కోసం ఇబ్బందులు పడుతున్నటు నా ద్రుష్టికీ కూడా వచ్చిందని జిల్లా సుపరిడెంట్ కోరుతున్న వారికీ సంబంధించి డాక్టర్ ని కూడా వెంటనే ఆపాయింట్ చేసి వారికీ ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. నేను కూడా ఉన్నత అధికారులతో మాట్లాడతాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్, అడిషనల్ కలెక్టర్ చిత్ర మిశ్రా, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ ప్రతిమరాజ్, మేయర్ నీతూ కిరణ్, మహిళా శిశు సంక్షేమ అధికారి రసూల్ బి, స్నేహ సొసైటి కార్యదర్శి సూరి సిద్దయ్య, పెద్ద ఎత్తున్న వికలాంగులు పాల్గొన్నారు

TIMES OF VARTHA (20-12-23)ffF_times of varha main (13-2).qxd 12/20/2023 6:00 AM Page 3

దొరల పాలన పోయింది.. ప్రజల పాలన వచ్చింది

తెలంగాణ ప్రజల త్యాగాలతో స్వరాష్ట్రం వచ్చింది..

కెసిఆర్ కుటుంబంతో తెలంగాణ రాలేదు..

కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో రాష్ట్ర ప్రజలకు మంచి రోజులు వచ్చాయి

పార్టీ కోసం పని చేసిన నాయకులందరికీ సమచిత స్థానం

కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గత పది సంవత్సరాలుగా పరిపాలించిన భారత రాష్ట్ర సమితి పార్టీ దొరల పాలన నుంచి విముక్తి పొంది ప్రజల పాలన వచ్చిందని కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. నిజామాబాద్ పట్టణంలోని మున్నూరు కాపు సంఘంలో జరిగిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో మాజీమంత్రి షబ్బీర్ అలీ, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి,మాజీ మంత్రి మాండవ వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత పాల్గొని ప్రసంగించారు. షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. దొరల పాలన పోయింది.. తెలంగాణలో ప్రజల పాలన వచ్చింది.. కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సన్నదం కావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోలో ఆరు పథకాలను అమలు చేస్తామని అన్నారు. మొదటగా మహాలక్ష్మి పథకం నుంచి ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేశామని, ఆరోగ్యశ్రీ 10 లక్షల వర్తింపుల్ కూడా అమలు చేశామన్నారు. మిగతా గ్యారంటీ పథకాలను 100 రోజుల్లో అమలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రతిపక్షాలు విమర్శలను తిప్పి కొట్టాలన్నారు. రైతుబంధు అనేది గతంలో కెసిఆర్ రైతుబంధుగా ప్రచారం చేశారని తెలిపారు. ప్రస్తుత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రైతుబంధు పంపిణి పై తెలంగాణ ప్రభుత్వం రైతుబంధు అందిస్తుందని, సీఎం రేవంత్ రెడ్డి పేరు పెట్టవద్దని సూచించారని అన్నారు. తెలంగాణ ప్రజల త్యాగాల వల్ల ఏర్పాటయిందని, కెసిఆర్ కుటుంబం వల్ల తెలంగాణ రాలేదని తెలంగాణ ప్రజలు గ్రహించాలన్నారు. కార్యకర్తలు ఈ శాసనసభ ఎన్నికల్లో ఎంతో కృషి చేశారని, ఎంతో కష్టపడ్డారని వారికి కాంగ్రెస్ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో పార్టీ కోసం పనిచేసిన, నాయకులను, కార్యకర్తలను గుర్తించి తగిన పదవులను అందిస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో తెలంగాణ ప్రజలకు మంచి రోజులు వచ్చాయన్నారు. నిజామాబాద్ పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు కార్యక్రమాల పై చర్చించి ప్రత్యేకంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి, నాయకులు మండల వెంకటేశ్వరరావు, బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, కేశ వేణు, గడుగు గంగాధర్, తాహర్బిన్ హమ్దాన్, కే. ఆర్. నగేష్ రెడ్డి, ధర్మపురి సురేందర్, భక్తవత్సలం, ఆకుల రాఘవేందర్, నరాల రత్నాకర్, ఆదే ప్రవీణ్ కుమార్, రాజ్ గగన్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త. మెండోరా

దూదిగా సీఎస్ఐ కాంపౌండ్ ప్రాంగణంలో నీ బాల బాలికల వసతి గృహంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా రేవ్. జయనంద్ ఎస్. పి .జి. చర్చ్ ఇంచార్జ్ సికింద్రాబాద్ చర్చి కమిటీ సభ్యులు. పరమానందం విజయకుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా చిన్నారుల ఉద్దేశించి మాట్లాడుతూ ఏసుక్రీస్తు జననం మహా సంతోషకరమైన దినముగా నేడు లోకానికి ఒక రక్షకుడు పుట్టినాడు మానవుల పాపాల కోసమే వెలసిన మహనీయులని మహా సంతోషకరంగా తన జన్మదినము జరుపుకోవాలని తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ పి జి సికింద్రాబాద్ సంఘ నాయకులు. పరమానందం విజయకుమార్ శ్రీనివాస్ టైటస్ ఆధ్వర్యంలో 120 మంది విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ చేసినారు ఈ కార్యక్రమం స్థానిక ఇంచార్జ్ మోతే ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగినది ఈ సందర్భంగా సంఘ నాయకులు వార్డెన్స్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

షబ్బీర్ అలీ కి మంత్రి పదవి ఇవ్వాలి

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి షబ్బీర్ అలీకి మంత్రి పదవి ఇవ్వాలని జిల్లాకాంగ్రెస్ పార్టీ ప్రణాళిక కమిటీ అధ్యక్షులు బైండ్ల దశరథం కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రావడానికి షబ్బీర్ అలీ ఎంతో కృషి చేశారని చెప్పారు. ఆయన పార్టీకి అందిస్తున్న సేవలను అధిష్టానం వెంటనే గుర్తించాలని కోరారు. ఆయనకు మంత్రి పదవి ఇస్తే కామారెడ్డి జిల్లా మరింత అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.

కలెక్టర్ ను కలిసిన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంత్ ను బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులు,మాజీ మంత్రి ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి కలిశారు.మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని కలెక్టర్ ఛాంబర్లో జిల్లా కలెక్టర్ ను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి జిల్లా కలెక్టర్ పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు.కలెక్టర్ తో భేటీ సందర్భంగా తన నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై,ఆయా అంశాలపై ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చర్చించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్,లాఅండ్ ఆర్డర్ డీసీపీ జయరాం,తదితరులు ఉన్నారు.

బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి

- నీల నాగరాజ్ ముదిరాజ్

బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

జిల్లా కేంద్రంలో జరిగిన బీసీ సంఘం సమావేశంలో నీల నాగరాజ్ ముదిరాజ్ మాట్లాడుతూ బీసీ డిక్లరేషన్ అంటూ ప్రభుత్వంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వెంటనే బీసీ డిక్లరేషన్ కి చట్టబద్ధత కల్పించి అమలు చేయాలన్నారు.మంత్రి వర్గంలో బీసీ లకు అధిక ప్రాధాన్యం ఇచ్చి,నామినేటెడ్ పదవుల్లో విలువైన పదవులు ఇచ్చి బీసీ లకి న్యాయం చేయాలన్నారు.బీసీ కులగణన, బీసీ కమీషన్ నివేదిక ఆధారంగా బీసీల రిజర్వేషన్లు పెంచాలని,కొత్త స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 23 నుండి 42 శాతానికి పెంచాలని,స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల ఉపవర్గీకరన చేపట్టా లన్నారు.బీసీ ఉప ప్రణాళి కకు తగినన్ని నిధులు మంజూరు చేసి,బీసీ సంక్షేమానికి ఏడాదికి 20 వేల కోట్లు చొప్పున ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని అన్నారు.ఎంబీసీ కులాల అభివృద్ధికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, బీసీ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు.బకాయి పడ్డ బీసీ కార్పొ రేషన్ బుణా లని వెంటనే విడుదల చేయా లని అన్నారు.ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ డి నుండి బీసీ ఏ లోకి మార్చే ప్రక్రియ వెంటనే మొదలు పెట్టాల న్నారు.గంగపుత్ర కులానికి మత్స్య సంపద అభివృద్ధి, గొల్ల కురుమలకు 2వ దశ గొర్రెల పంపిణీ, గౌడ కులానికి ఈత చెట్ల కోసం ఐదు ఎకరాల భూమి,పద్మ శాలిలకు మెగా పవ ర్లూమ్ క్లస్టర్ ఏర్పాటు, రజకు లకు 10 లక్షల రుణం, మున్నూర్ కాపు, విశ్వకర్మ ఇతర సామాజిక వర్గాలకు న్యాయం చేస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని, లేని పక్షంలో ఆందోళన కార్య క్రమాలు చేపడతా మన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దోల్ల మహేష్, ఎల్లారెడ్డి నియోజక వర్గ అధ్యక్షులు ఎస్.దయాకర్, నరేష్, రాము, చారి, ప్రవీణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నివాసం కోల్పోయిన కుటుంబానికి ఎమ్మెల్యే ధన్పాల్ అండ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని 8వ డివిజన్‌లో వర్షానికి ఇల్లు నష్టపోయిన కుటుంబానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అండగా నిలించారు. దాతృత్వాన్ని చాటుకుంటూ ధన్‌పాల్ లక్ష్మీబాయి విఠల్ గుప్తచారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇంటిని నిర్మించి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించిన ఇందూర్ ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. ట్రస్ట్ ద్వారా ఇంటిని నిర్మించి నీడ కల్పించినందుకు ఎంతో సంతోషంగా ఉందని, అర్హుల్కైన ప్రతి ఒక్కరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి శాయశక్తుల కృషి చేస్తానని భరోసా కల్పించారు. మీ కండ్లల్లో ఆనందం, మీ ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే నా కోరిక అని పేర్కొన్నారు. ఇక నూతన ఇల్లు పొందిన బాధితుల ఆనందంకు హద్దులు లేకుండాపోయాయని, ఇప్పటి వరకు మాటలకే పరిమితమైన నాయకులను చూశామని, ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న నాయకున్ని మొదటి సారి చూస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలు వచ్చే వరకు వేచి చూడకుండా స్వంత డబ్బులతో మాకు నీడను కల్పించిన ఎమ్మెల్యే సూరన్నను గుండెల్లో పెట్టి ఆదరిస్తామని, ఎమ్మెల్యే కాకముందు ఎంతటి ఆప్యాయతతో తమను పలకరించారో ఎమ్మెల్యే అయిన తర్వాత కూడా అంతే ఆప్యాయతతో ఆదరించి ఇచ్చిన హామి నిలబెట్టుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, బీజేపీ నాయకులు మఠం పవన్ కుమార్, అంబదాస్, రవి డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని సర్పంచ్ పై పెట్రోల్‌తో దాడి

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్.

డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదన్న కోపంతో ఒక వ్యక్తి సర్పంచ్ పై పెట్రోల్ పోసి అత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం సిద్ధనామేశ్వర్ నగర్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు ఉన్నాయి. గ్రామానికి చెందిన రంజిత్ అనే వ్యక్తికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు కాకపోవడంతో గత కొన్ని రోజులుగా గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ పైన కక్ష పెంచుకున్నాడు. సర్పంచ్ వల్లనే తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలో ఉన్నటువంటి సర్పంచ్ శ్రీనివాస్ వద్దకు పెట్రోల్ తీసుకొని వచ్చి ఆయన పైన పెట్రోల్ పోసి నిప్పంటించేందుకు ప్రయత్నం చేశారు. పసిగట్టిన శ్రీనివాస్ వెంటనే తప్పించుకొని బయటకు పరుగులు తీశారు. దీంతో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉన్న కుర్చీలు ఇతర సామాగ్రి అంటుకున్నాయి. విషయం గమనించిన గ్రామస్తులు పెద్ద ఎత్తున గ్రామ సచివాలయం వద్దకు చేరుకున్నారు. పోలీసులకు సమాచారం అందించగా వారు సంఘటన స్థానానికి చేరుకొని రంజిత్ ను అదుపులోనికి తీసుకున్నారు. సర్పంచ్ శ్రీనివాస్ తప్పించుకోవడంతో పెను ప్రమాదం నుండి బయటపడ్డారు.

రాజకీయ పార్టీలు బూతు లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలి

రాజకీయ పార్టీలు తప్పనిసరిగా బూతు లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలని

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ జాబితాలో మార్పులు,చేర్పులపై సమీక్ష నిర్వహించారు.పోలింగ్ కేంద్రాలు మూడు కిలోమీటర్ల దూరం ఉన్న గ్రామాలలో కొత్తగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేశామని చెప్పారు.కొన్నిచోట్ల ఒకే చోట మూడు పోలింగ్ కేంద్రాలు ఉండటం వల్ల ఓటర్లు ఇబ్బంది పడినట్లు సాధారణ ఎన్నికల్లో తమ దృష్టికి వచ్చిందని తెలిపారు.వాటిని పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాలలు,పంచాయతీ భవనాల్లోకి మార్చే విధంగా ప్రతిపాదనలు తయారు చేసినట్లు చెప్పారు.రాజకీయ పార్టీల ఏజెంట్లు, ప్రజలు ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు ఉంటే ఫారం.8 ద్వారా బూత్ లెవెల్ అధికారికి ఫిర్యాదు చేయాలని సూచించారు.మృతిచెందిన వ్యక్తుల పేర్లు ఓటర్ జాబితాలో ఉంటే,వారి కుటుంబ సభ్యులకు నోటీసులు ఇచ్చి వివరణ తీసుకొని వాటిని తొలగించాలని చెప్పారు.చోట్ల ఒక వ్యక్తికి ఓటు ఉంటే వాటిలో ఒక దానిని తొలగించుకునే విధంగా చూడాలన్నారు.నియోజక వర్గాల వారీగా మార్పులు చేయవలసిన పోలింగ్ కేంద్రాలపై చర్చించారు.జనవరి 6 న డ్రాఫ్ట్ రోల్ పబ్లిష్ అవుతుందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు జాబితాలో ఎలాంటి తప్పులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.వలస వెళ్లిన ఓటర్ల వివరాలు సేకరిస్తామని చెప్పారు.వారి ఓట్లు ఒకే చోట ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.సమావేశంలో ఎన్నికల విభాగమ అధికారులు అనిల్ కుమార్,రాజకీయ పార్టీల ప్రతినిధులు నరేందర్, కాసీం అలీ,బాలరాజు,తదితరులు పాల్గొన్నారు.

దూడలకు వరిగడ్డి వితరణ

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండల కేంద్ర శివారులో ఉన్న సిద్ధరామేశ్వరాలయంలో ఉన్న కోడెలకు,దూడల ఆహారానికి సంబంధించి మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన మంగలి బాబు. పోచమ్మల బాబు.సాకలి నర సింహులు.ఆకు తోట చంద్రం ట్రాక్టర్ వరిగడ్డిని మంగళవారం వితరణగా ఇచ్చారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి వారిని అభినందించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 19-12-2023

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో పెన్షనర్లకు సమన్యాయం దక్కాలి

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ రథసారథి ప్రొఫెసర్ కోదండరామ్

పెన్షన్ ఉద్యోగుల ప్రాథమిక హక్కు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఎన్నో పోరాటాలతో సాధించుకున్న తెలంగాణలో పెన్షనర్లకు సమన్యాయం దక్కాలని తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ రథసారథి ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. జాతీయ పెన్షన్ దారుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో జరిగిన పెన్షన్ దారుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పెన్షనర్లను ఉద్దేశించి మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల్లో 30 నుంచి 40 ఏళ్లుగా ఒక సంస్థకు సేవ చేసిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులు వేరే పని చేయలేని పరిస్థితి ఉంటుందని, చాలీచాలని జీతాలతో ఇప్పుడున్న కాలంలో ఖర్చులు పెరిగి పిల్లల చదువులు, ఇంటి ఖర్చులకు ప్రభుత్వం ఇచ్చే జీతం చాలీచాలనిగా ఉందని, భార్యాభర్తలు ఇద్దరు ఉద్యోగం చేస్తే తప్ప ఇల్లు కట్టుకునే పరిస్థితి లేదని ఆయన అన్నారు. పదవి విరమణ అనంతరం ప్రభుత్వంపై ఆధార పడద్దని ప్రభుత్వాలు ఆలోచిస్తున్నాయని అన్నారు. ఉద్యోగంలో ఉన్నప్పుడు ఉద్యోగుల చేత వెట్టి చాకిరి చేయించుకుని వారి ప్రభుత్వాల పేరును కీర్తించేలా పనిచేస్తున్న ఉద్యోగులకు నిరాశనే దక్కుతుందన్నారు. కొత్త పెన్షన్ స్కీం కింద ఆరోజు ప్రభుత్వాలు, సామాజిక, విద్యా వైద్యం గాని రిటైర్డ్ ఉద్యోగులకు వృద్ధాప్యంలో సౌకర్యాలు కల్పించడంలో విఫలమవుతున్నాయని విమర్శించారు. చేపలు పట్టడం నేర్పించడం ఎంత ముఖ్యమో చేపలు దొరకనప్పుడు సహకారం అందించడం వరకు అంటే ముఖ్యమన్నారు. ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యాలను కల్పించడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ వ్యవస్థకు సహాయం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. దేశంలో వనరులు ఇప్పించడానికి కార్పొరేట్ సంస్థలకు రుణాలు ఇప్పించడానికి ముందుకు వస్తున్నారని అన్నారు. మా పెన్షనర్ల సంక్షేమం పట్టించుకోకపోతే మీ సంక్షేమం మాకెందుకు అని అడగవలసిన అవసరం ఆలోచన చేయాల్సిన అవసరం ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులపై ఉందన్నారు. ఇప్పటికైనా పెన్షన్ దారులు మనుషులుగా బ్రతుకుదమని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి మాట్లాడుతూ పెన్షన్ల పట్ల రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, నగదు రహిత వైద్యం అని చెప్పి ఆచరణలో కార్పొరేట్ ప్రైవేట్ హాస్పిటల్లో హెల్త్ కార్డులను అనుమతించడం లేదని ఆయన అన్నారు. పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, ఈ కుబేరులో పేరుకుపోయిన కోట్లాది రూపాయలు పెన్షనర్ల బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్రావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో జాతీయ నాయకుడు ఎం. జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఓల్డ్ పెన్షన్ స్కీమును వెంటనే అమలు చేయాలని లేకపోతే ప్రభుత్వాలకు బుద్ధి చెప్తామని ఆయన అన్నారు. ఈ సభలో హైకోర్టు అడ్వకేట్ గోపాల్ శర్మ, ఉద్యోగుల పెన్షనర్ల నాయకులు పోతంకర్ లక్ష్మీనారాయణ, గైని గంగారం, మధుసూదన్, ప్రసాదరావు, ఈవీఎల్ నారాయణ, హనుమాన్లు, అందే సాయిలు, లావు వీరయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి పద్మావతికి మహిళలు ఘనంగా సన్మానించారు. పెన్షనర్స్ డే సందర్భంగా పలువురకు అతిథులు సన్మానాలు చేశారు.

నాగులవంచలో ఎఫ్ఎల్ఎన్ మోనిటరింగ్

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఎఫ్ ఎల్ ఎన్ మోనిటరింగ్ లో భాగంగా జిల్లా పరిశీలకులు రాజశేఖర్ సిపిడి నాగులవంచ ప్రాథమిక పాఠశాలను తేది 19-12-2023 న సందర్శించడం జరిగింది.2వ.తరగతి తెలుగు బోధనా విధానాన్ని పరిశీలించారు.పీరియడ్ ప్లాన్ వర్క్ షీట్స్ మరియు టెక్స్ట్ బుక్ ను అనుసంధాన పరుచుకుంటూ బోధిస్తున్న ఉపాధ్యాయుల పనితీరుని మెచ్చుకున్నారు. తదుపరి పిల్లల వర్క్ మరియు పాఠశాల రికార్డులను పరిశీలించి తమ సంతృప్తిని వ్యక్తం చేశారు.అలాగే వర్క్ బుక్ గవర్నమెంట్ హై స్కూల్ నాగులవంచలో ఉన్నతి లక్ష్య సాధనలో ఉపాధ్యాయుల కార్య క్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు కృషిని మెచ్చుకున్నారు.

మానవత్వం చాటుకున్న మహేశ్వరం ఎమ్మెల్యే సబితమ్మ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ఆపదలో ఉన్న వ్యక్తిని మానవత్వంతో ఆదుకోవడంలో హెూదా అడ్డు రాదని సాయం అందించే మంచి గుణం ఉంటే చాలునని నిరూపిస్తున్నారు మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.ఫిట్స్ వచ్చి రోడ్డు పక్కన పడి ఉన్న ఓ వ్యక్తిపై మానవత్వం చూపిన సంఘటన మహేశ్వరం నియోజకవర్గం పరిధిలో చోటుచేసుకుంది. మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మంగళవారం ఉదయం నియోజకవర్గం పరిధిలోని రావిర్యాల ఎల్లమ్మ అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని తుక్కుగూడ వైపు వెళుతుండగా రోడ్డు పక్కన ఓ వ్యక్తి ఫిట్స్ వచ్చి పడి ఉండడాన్ని గమనించిన ఆమె తన వాహనాన్ని పక్కకు ఆపి తన సిబ్బందితో కలిసి అతని దగ్గరకు వెళ్లి ఆ వ్యక్తి మామూలు స్థితిలోకి వచ్చేలా చేశారు. అనంతరం ఆ వ్యక్తి గురించి ఎమ్మెల్యే సబితమ్మ వివరాలు అడగగా తన పేరు ఎల్లయ్య అని తన గ్రామం ఆమనగల్ అని తెలిపాడు.ఈ సందర్భంగా సబితమ్మ ఆ వ్యక్తికి కొంత నగదు ఇచ్చి అతడిని ఆటోలో ఆమనగల్ కు పంపించారు.ఈ సందర్భంగా ఎల్లయ్య సబితమ్మకు కృతజ్ఞతలు తెలియజేశారు.

జిల్లాలో ధాన్యం కొనుగోలును వేగవంతంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

జిల్లాలో ధాన్యం కొనుగోలును వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అధికారులతో, ధాన్య కొనుగోలుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ధాన్య కొనుగోలుకు 231 కేంద్రాలు ప్రతిపాదించి, మంగళవారం నాటికి 226 కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. 93 కేంద్రాల్లో కొనుగోళ్లు జరిపినట్లు, ఇప్పటికి 18505.160 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు ఆయన అన్నారు. రైస్ మిల్లుల తనిఖీలు చేపట్టి, సిఎంఆర్ ఎంత, ఇతరాలు ఎంతమేర ఉన్నవి చూడాలన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి, ధాన్య కొనుగోళ్ళను పరిశీలించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఏ దశలోనూ ఆలస్యం చేయకూడదని, కొన్న ధాన్యాన్ని నమోదులు పూర్తి చేసి, వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆయన తెలిపారు. ఓబిఎంఎస్ నమోదులు త్వరితగతిన పూర్తిచేసి, రైతులకు ధాన్యం డబ్బులు అందేలా చర్యలు వేగవంతం చేయాలన్నారు. గత సంవత్సరంలో ఇదే సమయంలో ఎంతమేర సేకరించింది, ఇప్పుడు ఎంత సేకరించింది పరిశీలన చేసి, తగు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా సహకార అధికారిణి విజయకుమారి, జిల్లా పౌరసరఫరాల అధికారిణి శ్రీలత, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, అదనపు డిఆర్డీవో జయశ్రీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నవీపేట్‌లో ఆటో డ్రైవర్‌ల ర్యాలీ,నిరసన

టైమ్స్ ఆఫ్ వార్త -బోధన్

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం తమ పొట్ట గొడుతుందని, లక్షలాది రూపాయల అప్పులతో తమ కుటుంబాలను పోషించుకొంటున్నామని,ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వల్ల తమ కుటుంబాలు రోడ్డు పాలయ్యే ప్రమాద ముందని నవీపేట్ మండల ఆటో వర్కర్స్ యూనియన్ నాయాలకులు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం నవీపేట్ మండల కేంద్రంలో ఆటో యూనియన్ల ఆధ్వర్యంలో ఆటోలతో ర్యాలీ నిర్వహించి రోడ్డుపై నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆటో నడుపుకునే ప్రతి కార్మికుడికి 20,000 ప్రభుత్వం నుండి సహకారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తెచ్చిన ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఆటో నడుపుకుని ప్రతి కార్మికుడికి కుటుంబ భారం పెరిగి పోతుందన్నారు.ఇకనైనా ప్రభుత్వం ఆటో నడుపుకునే వారి గురించి ఆలోచించా లన్నారు. సమాజానికి మంచి జరుగుతుందనే తాము కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొన్నామని, దీని వల్ల తాము ఇబ్బందుల పాలయ్యే ప్రమాదముందని వాపోయారు. ఈ కార్యక్రమంలో నవీపేట్ మండల ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు, డ్రైవర్లు, తదితరులు ఉన్నారు.

33వ డివిజన్ గాంధీనగర్ ప్రాంతంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలి

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

ఖమ్మం నగరంలో 33వ డివిజన్ గాంధీనగర్ ప్రాంతం నందు మున్సిపల్ సాధారణ నిధులతో మహాత్మాగాంధీ 150వ జయంతి సందర్భంగా పాలరాతితో తయారు చేసిన గాంధీ విగ్రహం పునరావిష్కరణలో భాగంగా ఏర్పాటు చేసి ప్రారంభించిన శిలాఫలకాన్ని కొంతమంది గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారని ఆవేదనతో గాంధీ విగ్రహం ముందు గాంధీయవాదులు , ప్రజాస్వామ్య వాదులు అందరూ తీవ్రంగా ఖండించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గాంధీనగర్ చరిత్రలో ఇంతవరకు ఇటువంటి సంఘటనలు ఎన్నడు జరగలేదని , ఈ మధ్యకాలంలో కొంతమంది వ్యక్తులు శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తిస్తున్నారని పేర్కొన్నారు . గాంధీనగర్ అంటేనే ప్రశాంతతకు మారుపేరని అన్నారు . స్థానిక 33 వ డివిజన్లోని గాంధీనగర్ గాంధీ విగ్రహం శిలాఫలకాన్ని రెండు రోజుల క్రితం కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు . ఈ విషయంపై స్థానిక ప్రజలు కార్పొరేటర్ తోట ఉమారాణి వీరభద్రం ఆధ్వర్యంలో మూడవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది . సిఐ సానుకూలంగా స్పందించి విచారణ చేపట్టి నిందితులకు శిక్ష పడేలా చేస్తామని హామీ ఇచ్చారన్నారు . ఈ కార్యక్రమంలో డివిజన్ పెద్దలు ప్రముఖ వ్యాపారవేత్త గీత వెంకన్న , డివిజన్ అధ్యక్షుడు కమలాకర్ , ఉపాధ్యక్షులు ముత్తబోయిన లక్ష్మీనారాయణ, సెక్రెటరీ పులిపాటి సంపత్ , గుండు లక్ష్మీనారాయణ , జంగిలి రాము , యువజన విభాగం ప్రచార కార్యదర్శి నల్లబెల్లి గౌతమ్ , తోట శ్రీనివాస్ , అల్లం వీరభద్రం , గుడిసెల ఉపేందర్ , దామల్ల రవి , కలకోట భద్రం , బీరెల్లి మహేష్ , చక్రాల కృష్ణ లు పాల్గొన్నారు

కాళేశ్వరం సేఫ్టీపై విచారణ

వివరాలు సమర్పించాలని ప్రభుత్వానికి ఆదేశం

హైదరాబాద్,డిసెంబర్19: కాళేశ్వరం ప్రాజెక్ట్ సేఫ్టీపై దాఖలైన పిటిషన్‌పై విచారణను హైకోర్టు వాయిదా వేసింది. మంగళవారం మేడిగడ్డ పిల్లర్ కుంగిన ఘటనపై హైకోర్టులో విచారణ జరిగింది. సీబీఐతో విచారణ జరిపించాలని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నేత నిరంజన్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఘటన జరిగిన సమయంలో నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీకి పలు ఫిర్యాదులు వెళ్లాయి. వచ్చిన ఫిర్యాదులను అనుసరించి రాష్ట్ర సీఎస్‌కు నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటి లేఖ రాసింది. సీఎస్ నుంచి సమాచారం తీసుకుని రెండు వారాల్లోపు పూర్తి వివరాలు సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను హైకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది.

రబీ పంట సాగు మెలకువలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించి, మెరుగైన ఫలితాలు సాధించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

రబీ పంట సాగు మెలకువలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించి, మెరుగైన ఫలితాలు సాధించేలా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులతో రబి 2023-24 పంట పెట్టుబడి ఆర్థిక సహాయం, రైతుభీమా, మట్టి నమూనాల సేకరణ, భూసార పరీక్ష ఫలితాల కార్డుల అందజేత, పంటల నమోదు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా స్థాయి మొదలు, డివిజన్, మండల, క్లస్టర్ స్థాయిలో అధికారులు పూర్తి సమన్వయంతో రైతులకు పంట సాగు విధానంపై ఎప్పటి కప్పుడు వాతావరణ పరిస్థితుల కనుగుణంగా విధి విధానాలు తెలియ జేయాలన్నారు. పామాయిల్ సాగు లాభసాటిదని,పామాయిల్ సాగు విస్తరణ లక్ష్యాల కనుగుణంగా రైతులకు అవగాహన కల్పించి,ఎక్కువ విస్తీర్ణంలో పామాయిల్ సాగుకు ప్రోత్సహించాలన్నారు. రైతు వేదికల్లో నిరంతరం శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తూ, పంటసాగు మెలకువలు, క్రమపద్ధతిలో క్రిమి సంహారక ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించి, ప్రతి క్లస్టర్ పరిధిలోని విస్తరణ అధికారులు అందుబాటులో ఉంటూ సలహాలు, సూచనలు అందించి తమ క్లస్టర్ పరిధిలో రైతులను చైతన్య వంతులను చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయ నిర్మల, వ్యవ సాయ సాంకేతిక విభాగం సహాయ సంచాలకులు సరిత, శ్రీనివాస్‌రెడ్డి, ఉద్యానవన శాఖ ఏడి అనిత, ఏడిఏలు, ఏఓలు, ఏఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

మన్సురాబాద్ డివిజన్ లో ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పర్యటన

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

మార్నింగ్ వాక్ లో బాగంగా ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని హిమపురి కాలనీ ఫేస్ 1,2,సెవెన్ హిల్స్,డి.పి.నగర్,ద్వారక నగర్ మరియు ఆటో నగర్ డంపింగ్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కొన్ని కాలనీల యందు నూతన రోడ్లు,డ్రైన్స్ మరియు ట్రాన్స్ఫార్మర్స్ ఎర్పాటు చేయాలని కోరారు.అలాగే కుక్కల బెడద ఉందని తెలిపారు.అలాగే ఆటో నగర్ డంపింగ్ యార్డు నందు మళ్ళీ కెమికల్ వాసన రావడం జరుగుతుంది అని తెలిపారు.కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు.కావున కెమికల్ వాసన రాకుండా అరికట్టాలని కోరారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ నందు ఉన్న సమస్యలను తప్పకుండా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే కెమికల్ వాసన రాకుండా పొల్యూషన్ మరియు ఐలా వారికి మరోసారి పిర్యాదు చేస్తామని హామీ ఇచ్చారు.గతంలో ఇట్టి కెమికల్ డంపింగ్ ను అరికట్టడం జరిగింది అని గుర్తు చేశారు.అలాగే ఇట్టి ప్రాంతంలో గతంలో సెక్యురిటి ఉండడం జరిగేది.కానీ ఇప్పుడు సెక్యురిటి లేకపోవడంతో కెమికల్ డంపింగ్ చేయడం జరుగుతుంది ఏమో అని అనుమానం వ్యక్తం చేశారు.కావున పొల్యూషన్ మరియు ఐలా వారితో మాట్లాడి సెక్యురిటి సిబ్బందిని ఎర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే జంతు కళేబరాలు రోడ్డు ప్రక్కనే వేయడం జరుగుతుంది.కావున అట్టి వారిని గుర్తించి వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రాబోయే రోజుల్లో కెమికల్ వాసన రాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే 7 కోట్ల రూపాయల వ్యయంతో స్టామ్ వాటర్ లైన్ మంజూరు కావడం జరిగింది.అతి త్వరలోనే పనులు ప్రారంభం కావడం జరుగుతుంది అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి,మాజీ అధ్యక్షులు జగదీష్ యాదవ్,బాలరాజు,జగదీష్,మార్గం రాజేష్ మరియు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 19-12-2023

వేధ విద్య కులంతో పనిలేదు.. వేదం అందరికి అనేది మా లక్ష్యం

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

వేద పాఠశాలలో సామూహిక ఉపనయన కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమం శ్రీ రామకృష్ణ వైధిక ధర్మ పీఠం, వేద పాఠశాల ఆధ్వర్యంలో జరిగింది. వేధ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉపనయన సంస్కారం జరిగింది. ఉపనయనం అంటే గాయత్రి మంత్రం ఉపదేశంతో గాయత్రి వేయడం. ఇట్టి కార్యక్రమంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో జరిగిన కార్యక్రమంలో వేద పాఠశాల చైర్మన్ కృష్ణమాచార్యులు వైస్ చైర్మన్ నాగరాజ చార్యులు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు, ఆలయ కమిటీ అధ్యక్షులు సంగయ్యఆచార్య, వేద పండితులు దొడ్డోజు రాజు ఆచార్యులు, పురోహిత సంఘము ప్రధాన కార్యదర్శి కొండ రామ చంద్రమచార్యులు, విశిష్ట అతిథులు శ్రీకృష్ణానంద స్వాముల వారు, పుర ప్రముఖులు, విద్యార్థుల తల్లిదండ్రులు, బంధువులు, వివిధ జిల్లాల నుంచి వచ్చినటువంటి వేదంపండితులు, వేద మంత్రాలతో చిన్నారి విద్యార్థులను ఆశీర్వదించారు. పాఠశాల చైర్మెన్ మాట్లాడుతూ మావేద పాఠశాల శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి దివ్య ఆశిష్షులతో కొనసాగుతున్నదని, కులంతో ఎవ్వరు పుట్టరు. పుట్టాకే మనం పెట్టుకొనేది కులం. నాడు బ్రాహ్మం గారు అదేచెప్పారు. కులం కాదు గుణమే కారణం అనేది మా సంకల్పం. కులంతో పని లేదు. బ్మాకు కేవలం తల్లి దండ్రులు

నిరుపేదలకు ఉన్నవారు తల్లి దండ్రులు లేనివారు. ఎలాంటి చదువు లేనివారైనా సరే గొర్రెలకు కాపరులైనా సరే, మరి బర్రెల కాపరులైనా పర్వాలేదు. మేము ఒక్క నెల వరకు వారికి ఇచ్చేటటువంటి యొక్క శిక్షణ మీరే చూస్తారన్నారు. మా దగ్గర ఉన్న పిల్లల్ని చూస్తే మీకు ఇట్టే అర్థమవుతుందన్నారు. వారికి అక్షరం ముక్క రాకుండా ఈ రోజు వేద పాఠాలను చదివిపిస్తున్నాము. ఎందుకంటే నిజానికి వేదం అనేది ఏ ఒక్కరి సొత్తు కాదు. కనుక హిందువుగా ప్రతి ఒక్కరూ వేదం చదువుకునే హక్కులు ఉంటాయి. ఆ హక్కుల కోసమో మనం అంటే ఎవరితో పోట్లాడే అవసరం లేదు. కానీ వేదాన్ని చదువుకోవాలంటే కావలసింది కేవలం వారిని తీసుకొచ్చి మా పాఠశాలలో అడ్మిన్ చేయడమే మీయొక్క లక్ష్యం తర్వాత మీరే చూస్తారు. వారి యొక్క అభివృద్ధి ఏ విధంగా ఉంటుందని కనుక ఎలాంటి ఒక్క రూపాయి రుసుము లేకుండా అన్ని విధాలుగా మేమే చూసుకుంటామని, పిల్లలను ఏ విధంగా చూస్తున్నామనేది కొందరు చాలామంది హర్షించదగ్గ విషయం అని చెప్తున్నారు. ఈ విద్యను అభ్యసించడం పిల్లలకు ఉచితం కాకుండా మిగతా ఎవరైనా పెళ్లికి డబ్బులు లేనటువంటి వారు కూడా బీద పిల్లలకు పెళ్లి చేసి, ఒక పురోహితుని పంపించి పురోహితులకు పది వేల రూపాయల బహుమతి ఇస్తున్నాము. మా రామకృష్ణ వైదిక ధర్మ పీఠం వేద సంస్కృత పాఠశాల నుండి కొన్ని పెళ్లిళ్లు కూడా చేశామని తెలిపారు. చాలా పూజలు కూడా ఉచితంగా చేస్తున్నాము. మరి నక్షత్ర జాతకులు ఎవరైనా సరే వారికి నక్షత్ర దోషం కూడా ఉన్న ఏ విధంగా చేసుకోవాలి. ఏవిధంగా చేయాలని సూచిస్తూ చూపిస్తూ వారికి కూడా కొందరికి లేని వారు ఉంటే అయ్యో మరి పది వెయ్యిలు ఎలా ఖర్చు పెట్టాలెము అనుకునేవారు బాధపడకుండా మాకు సంప్రదించినట్టయితే వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో వచ్చినటువంటి వాళ్లకి అందరికీ కూడా ఉచితంగా శాత్రోక్త విధానంతో చేస్తున్నామన్నారు. ఆలయ అధ్యక్షులు సంగయ్య ఆచార్య మాట్లాడుతూ మాగుడిలో వేద పాఠశాల ఉన్నందుకు చాలా సొంతోషంగా ఉందన్నారు. పాఠశాల యాజమాన్యానికి ధన్యవాదములు తెలిపారు.

ఫతేనగర్ డివిజన్లో అంగరంగ వైభవంగా పోచమ్మ దేవాలయ వార్షికోత్సవ వేడుకలు...

ముఖ్య అతిథిగా పాల్గొన్న కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్లో పోచమ్మ దేవాలయ వార్షికోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ వేడుకల్లో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ అమ్మవారిని దర్శించు కుంటే అష్టైశ్వర్యాలు సిద్ధి స్తాయి అని కొనియాడారు. అమ్మవారికి వేద పండితుల మంత్రాలు ,హెూమాలు, డప్పు వాయిద్యాల మధ్య బోనాలు సమర్పించారు. ఆలయ కమిటీ, డివిజన్ ప్రేసిడెంట్ రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి సంఘటనలు చోటు చేసు కోకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, దేవస్థాన పెద్దలు, డివిజన్ ప్రేసిడెంట్ రమేష్ ముదిరాజ్, కే రాజు ముదిరాజ్,కంచి మహేందర్, రమేష్ బాబు,కే చిట్టి బాబు,కే రాజు పటేల్,కే అనిల్,వి నర్సింగ్ తదతరులు పాల్గొన్నారు....

మేడ్చల్ లోని కండ్లకోయ ఐటి పార్క్ త్వరగా పూర్తి చేయాలని

ఇండస్ట్రీస్ ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి వినతి పత్రం మనవి....

ఐటీ పార్క్ త్వరగా పూర్తి చేస్తే..మేడ్చల్ ప్రాంతం మరొక కొత్త హైటెక్ సిటీలాగా రూపాంతరం చెందుతుంది.....కైటియా ప్రెసిడెంట్ ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్....

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మేడ్చల్ ప్రాంతంలోని యువతి యువతులు, నిరుద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న కండ్లకోయ గేట్వే ఐటీ పార్క్ ను తొందరగా పూర్తి చేయాలని కొంపల్లి ఐటి ఎంట్రీప్రెనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లాస్య ఐటి సొల్యుషన్స్ ఎండి ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్, ఇండస్ట్రీస్ ఐటి మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని తెలంగాణ సచివాలయములోని కార్యాలయములో కలిసి మనవి చేశారు. ఈ సందర్భంగా ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్, ఈ ఐటి పార్క్ యొక్క అవశ్యకతను గత 7 సంవత్సరాలుగా కైటియా చేసిన కృషిని అన్ని ప్రయత్నాలను మంత్రికి వివరించడం జరిగింది.కండ్లకోయ గేట్వే ఐటీ పార్క్ పూర్తియైనా తరువాత 200 చిన్న, మధ్యతరగతి ఐటీ సంస్థలకు ఆఫీస్ వసతి 30,000 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని, మేడ్చల్ ప్రాంతం మరొక కొత్త హైటెక్ సిటీలాగా రూపాంతరం చెందుతుందని వెంకటేశ్వర్లు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అభివృద్ధి కండ్లకోయ ఐటి పార్కే ద్వేయంగా ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ మేడ్చల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీచేసిన విషయం మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది...

జె ఎన్ టి యూ లొ సౌత్ వెస్ట్ జోన్ పోటీ లకు కరాటే క్రీడాకారుల ఎంపిక

స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్ పర్యవేక్షణ లొ క్రీడాకారుల కు శిక్షణ... పి ఆర్ ఓ ప్రసన్న కుమార్...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జె ఎన్ టి యూ యూనివర్సిటీ లో గల ఇండోర్ స్టేడియం లో నేడు సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ డాక్టర్ ఎన్ ఎస్ దిలీప్ ఆధ్వర్యంలో మహిళల, పురుషుల కరాటే క్రీడాకారులు ఎంపిక జరిగింది. ఇక్కడ ఎంపిక ఐన క్రీడాకారులు జనవరి 16 నుండి 20అధికారుల ప్రజల పరస్పర సహకారంతో జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తాం.

ఢిల్లీలో పిటిషన్లు... గల్లీలో ఎమోషన్స్‌లు

కోమటిరెడ్డి బ్రదర్స్ రాజకీయ స్టంట్లు
నల్లగొండలో రాజకీయంగా దూరమైతే
పునర్ జీవితం పూసింది
భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్
ఈ బ్రదర్స్ భవనగిరికి అభివృద్ధి పర్చిందేందో
శ్వేత పత్రం విడుదల చేస్తారా??
రాజకీయ అవకాశవాదమే వారి నైజం
యాదాద్రి బిజెపి అధ్యక్షులు
శ్యాంసుందర్ రావు ఆరోపణ

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

కోమటిరెడ్డి వెంకటరెడ్డి బ్రదర్స్‌కు నల్లగొండ నేడు ఆత్మ అయితే నాడు రాజకీయంగా వారిని పునర్ జీవితం కల్పించింది భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్ అని భారతీయ అంతా పార్టీ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్రావు వివరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. సంవత్సరాల తరబడి భువనగిరి ఎంపీగా కొనసాగిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇటీవల జరిగిన ఎన్నికల్లో నల్గొండ అసెంబ్లీ నుండి విజయం సాధించి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం లో ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారని. బాధ్యతమైన పదవిలో ఉండడానికి కారణమైన భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్ లోని ఏడు నియోజకవర్గాల కేంద్రమైన భువనగిరి అభివృద్ధి కోసం ఆయన చేసిన పనులు ఏంటో శ్వేత పత్రం లోపంలో ప్రకటిస్తారని శ్యాంసుందర్రావు డిమాండ్ చేశారు. ప్రాంత అభివృద్ధి కోసం కోమటిరెడ్డి వెంకటరెడ్డి బ్రదర్స్ ఏనాడు ప్రసంగించలేదని ఆయన గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో చారిత్రాత్మకమైన ఎన్నో దేవాలయాలు ఉన్నాయని వాటి అభివృద్ధి కోసం పార్లమెంట్ సభ్యుడిగా ఏమేరకు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పరచాలని ఆయన ప్రశ్నించారు, ఈ విధంగా ప్రపంచంలోనే ఏకశిలుగా పేరు ప్రఖ్యాతులుగాంచిన భువనగిరి కోట అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం డిబిఆర్ అడుగుతే, ఎందుకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి నివేదిక పంపించడంలో విఫలమైన విషయం గుర్తులేదా అని ఆయన ప్రశ్నించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ 14% ఓట్లను పెంచుకొని ఎనిమిది అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుందని ఆయన గుర్తు చేశారు. జరగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘననీయమైన స్థానాలను గెలుచుకోనున్నదని ఆయన జోస్యం చెప్పారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇటీవల నల్గొండలో ప్రకటించిన అభివృద్ధి రోడ్లన్ని గతంలో మంజూరైనవి అని, అవే పనులను కేంద్ర జాతీయ రహదారుల మంత్రి గడ్కరితో కలసిన సందర్భంగా ఆయనను సన్మానించారు, ఈ సందర్భంగా ఆయన కొన్ని పనులను మంజూరు చేయించుకున్నానన్నట్లు ఢిల్లీలో మాట్లాడారని,అదేవిధంగా కేంద్రం తెలంగాణ రాష్ట్రంలో భారత్ మాల యోజన మాల పథకం కింద నిర్మిస్తున్న త్రిబుల్ ఆర్ రోడ్డు తెలంగాణ రాష్ట్రానికి మణిహారం లాంటిదని ఢిల్లీలో పొగిడి గల్లీలో మాత్రం అట్టి అలైన్మెంట్ ను మారుస్తానని రాయగిరి రైతులతో చెప్పడం ఆయన రాజకీయ ఆ నైతికతకు నిదర్శనమని శ్యాంసుందర్రావు ఆరోపించారు. గత వారం రోజుల క్రితం ఆయన ప్రకటించిన రహదారులను పార్లమెంట్ ఎన్నికల్లోగా నిర్మాణం చేసి చూపించాలని శ్యాంసుందర్ డిమాండ్ చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్ నుండి తాను భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా బరిలో ఉంటానని ఆయన ప్రకటించారు. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో గణనీయమైన పార్లమెంట్ స్థానాలను గెలుచుకొని ఉన్నామని ఆయన ఆశ భావం వ్యక్తపరిచారు. ఈ సమావేశాల్లో బిజెపి రాష్ట్ర నాయకులు నార్ల నర్సింగరావు పోతన శెట్టి రవీందర్, భువనగిరి మున్సిపల్ కౌన్సిలర్లు మాయ దశరథ బలరాం, పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

కేపిహెచ్ బి లొ శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీవారి గోశాల ప్రారంభోత్సవం

ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి...

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గంలోని కే.పీ.హెచ్.బీ కాలనీ ఫేస్ ఏడు లో గల గోవర్ధనగిరి శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీవారి గోశాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి వారితో, ఆలయ కమిటీ చైర్మన్ బీజేపీ మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి తో కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ గోమాతను పూజించాలని అన్నారు. గోమాతలను పరిరక్షించడంలో ప్రతి ఒక్కరు ముందు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు

తోటి విద్యార్థినుల వేధింపులు

ఫార్మసీ విద్యార్థిని ఆత్మహత్య

హైదరాబాద్,డిసెంబర్19: విద్యార్థినుల వేధింపులు తట్టుకోలేక ఓ విద్యార్థిని మృతి చెందింది. ఈ సంఘటన నాగర్‌కర్నూలు జిల్లా చారకొండ మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంఅనూష (23) అనే యువతి రంగారెడ్డి జిల్లా షేర్‌గూడలో ఓ ప్రైవేటు కాలేజీలో బీఫార్మసీ మూడో సంవత్సరం చదువుతోంది. ఆ యువతి హాస్టల్‌లో ఉంటుంది. కాలేజీ, హాస్టల్ లో తోటి విద్యార్థినులు వేధిస్తున్నారని సోదరుడు విజేందేర్ గౌడ్‌కు సమాచారం ఇచ్చింది. విజేందేర్ వెంటనే ఆమెను తీసుకొని ఇంటికి వెళ్లిపోయాడు. పొలం దగ్గర పనులు ఉండడంతో తల్లిదండ్రులను వ్యవసాయ బావి దగ్గర తీసుకెళ్లాడు. అనంతరం ఇంటికి వచ్చేసరికి అనూష ఉరేసుకొని కనిపించింది. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చైనాలో తీవ్ర భూకంపం

భూకంప ధాటికి 116మంది మృతి

కొనసాగుతున్న సహాయక చర్యలు

బీజింగ్,డిసెంబర్19: చైనాలో సంభవించిన భారీ భూకంపం ధాటికి సుమారు 116 మంది మరణించగా, 500 మందికి పైగా గాయపడినట్లు స్థానిక మీడియా తెలిపింది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అక్కడి కాలమానం ప్రకారం సోమవారం అర్ధరాత్రి దాటాక భూకంపం సంభవించినట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. చైనాలోని వాయువ్య ప్రాంతమైన గన్సుకి పది కిలోమీటర్ల లోతులో 6.2 తీవ్రతతో ప్రకంపనలు వచ్చినట్లు చైనా భూకంప నెట్‌వర్క్ కేంద్రం తెలిపింది. చైనా రాజధాని బీజింగ్‌కు నైరుతి దిశలో 1,300 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం పేర్కొంది. అర్ధరాత్రి తర్వాత మంగళవారం ఉదయం పది గంటల సమయంలో వరుస ప్రకంపనలు వచ్చాయని తెలిపింది. భూకంపం ధాటికి గన్సు, క్వింఘై ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమైనట్లు మీడియా పేర్కొంది. భూకంప తీవ్రత 5.9గా రికార్డయినట్లు యుఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. భవనాలు, రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయని, నీరు, విద్యుత్ మరియు కమ్యూనికేషన్ లైన్లు ధ్వంసమైనట్లు తెలిపింది. గన్సులో 105 మంది మరణించగా, మరో 397 మంది గాయపడ్డారని, వీరిలో 16 మంది పరిస్థితి విషమంగా ఉందని ప్రావిన్షియల్ ఎమ్జర్జ్ంసీ మేనేజ్‌మెంట్ విభాగం ప్రతినిధి హాన్ షుజన్ ఓ ప్రకటనలో తెలిపారు. క్వింఘై ప్రావిన్స్‌లో 11 మంది మరణించగా, సుమారు 140 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. భూకంపం కారణంగా ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు పూర్తిస్థాయి సహాయక చర్యలు చేపట్టాలని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆదేశించారు.

తక్షణ సహాయక చర్యలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని, గాయపడినవారికి తక్షణమే చికిత్స అందించాలని అధికారులకు స్పష్టం చేశారు. భూకంపం ప్రభావంతో సంభవించే మార్పుల వల్ల పరిస్థితులు దిగజారకుండా చూడాలన్నారు. కాగా, ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు మైనస్ 15 నుండి మైనస్ 9 డిగ్రీలకు పడిపోయినట్లు చైనా వాతావరణ యంత్రాంగం తెలిపింది. సహాయక చర్యల్లో భాగంగా 4,000 మంది అగ్నిమాపక సిబ్బంది, సైనికులు, పోలీసులను పంపారు. ఆ ప్రాంతంలో కమాండ్ పోస్టను ఏర్పాటు చేసినట్లు పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ వెస్టర్న్ థియేటర్ పేర్కొంది. గతేడాది సెప్టెంబర్‌లో చైనాలోని నైరుతి ప్రావిన్స్ సిచువాన్‌లో 6.8 తీవ్రతతో భూకంపం వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 74 మంది మరణించారు.

సుప్రీంలో నటి జయప్రదకు ఊరట

న్యూఢిల్లీ,డిసెంబర్19: సినీ నటి, మాజీ ఎంపి జయప్రద తన థియేటర్‌లో పని చేస్తున్న కార్మికులకు ఇఎస్ఐ చందా చెల్లించకపోవడంతో దిగువ కోర్టు విధించిన ఆరు నెలల జైలు శిక్షను సుప్రీం కోర్టు సస్పెండ్ చేసింది. ఇఎస్ఐ చందా చెల్లించడంలేదని థియేటర్ కార్మికులు ఎగ్మోర్ సెకెండ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్‌ను ఆశ్రయించారు. దీంతో కోర్టు ఆమెకు ఆరు నెలల జైలు శిక్ష విధించింది. దీంతో ఆమె ఈ కేసు విషయంలో స్టే విధించాలని హైకోర్టును ఆశ్రయించడంతో నిరాకరించింది. దీంతో ఆమె సుప్రీం కోర్టులో పిల్ వేయడంతో జస్టిస్ అభయ్, జస్టిస్ పంకజ్ మిట్టల్‌తో కూడి ధర్మాసనం కింది కోర్టు ఇచ్చిన శిక్షను సస్పెండ్ చెసినట్లుగా ధర్మాసనం ఉత్తర్వుల్లో పేర్కొంది. కార్మికులకు నోటీసులు జారీ చేయడంతో పాటు ఫిబ్రవరి 19కి కోర్టు ఈ కేసును వాయిదా వేసింది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 19-12-2023

ఎలా ముందుకెళ్దాం?

(మొదటి పేజీ తరువాయి)..

తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా నూతన తెలంగాణ భవన్ నిర్మాణం

తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా దేశ రాజధాని న్యూఢిల్లీలో నూతన తెలంగాణ భవన్ నిర్మిస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. న్యూఢిల్లీలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ భవన్, రెండు రాష్ట్రాల మధ్య ఉన్న ఉమ్మడి ఆస్తుల విభజనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. ఢిల్లీలోని తన నివాసంలో ఈ అంశంపై తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, భవన్ ఓఎస్డీ సంజరు జాజుతో మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు. భవన్ మొత్తం విస్తీర్ణం ఎంత? అందులో ఉన్న నిర్మాణాలు, వాటి స్థితి, అందులో తెలంగాణ వాటా వివరాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడిగా 19.781 ఎకరాల భూమి ఉందని అధికారులు తెలిపారు. ఇందులో ఉమ్మడి భవన్ పరిధిలోని 8.781 ఎకరాల్లో శబరి బ్లాక్, అంతర్గత రోడ్లు, గోదావరి బ్లాక్, 3.359 ఎకరాల్లో ఓల్డ్ నర్సింగ్ హాస్టల్, 7.641 ఎకరాల్లో పటౌడి హౌస్ ఉన్నాయని అధికారులు తెలిపారు. తెలంగాణ వాటా కింద ఎంత భూమి వస్తుందని సీఎం ప్రశ్నించారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం మన రాష్ట్రం తెలంగాణకు 8.245 ఎకరాల భూమి వస్తుందని, ఏపీకి 11.536 ఎకరాలు (41.68:58.32 నిష్పత్తిలో) వెళుతుందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ప్రస్తుత భవనాల స్థితి, అధికారులు, సిబ్బంది నివాస గృహాల స్థితిపై సీఎం ఆరా తీశారు. దశాబ్దాల క్రితం నిర్మించినవి కావడంతో చాలా వరకు శిథిలావస్థకు చేరాయని, మరమ్మతులు చేయిస్తున్నామని రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తెలిపారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా నూతన భవనం నిర్మించుకుందామని ఈ సందర్భంగా సీఎం అన్నారు. అంతకు ముందు రెండు రాష్ట్రాల మధ్య ఉన్న ఆస్తుల విభజనపై దష్టి సారించాలని సీఎం అధికారులను ఆదేశించారు.. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుత భవన్ మ్యాప్ ను పరిశీలించారు. ఆస్తుల విభజనపై అధికారులకు పలుసూచనలు ఇచ్చారు.

మంత్రి పదవి కోసం ఆశావాహుల చక్కర్లు

మంత్రివర్గం విస్తరణ ఉంటుందన్న వార్తల నేపథ్యంలో ఆశావాహులు ఢిల్లీలో చక్కర్లు కొడుతున్నారు. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి నుంచి గెలిచిన ఏకైక కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మంత్రి పదవిని ఆశిస్తున్నారు. ఢిల్లీలో కేసీ వేణుగోపాల్‌ను కలిసి ఇదే విషయాన్ని వివరించారు. అయితే, ఇప్పటికే క్యాబినెట్‌లో రెడ్డి సామాజిక వర్గం ఎక్కువగా ఉందంటూ ఆయనకు మంత్రి పదవి ఇవ్వలేమని చెప్పినట్టు తెలిసింది. దీంతో ఏఐసీసీ హెడ్ ఆఫీస్‌లో ఆయన లాబీయింగ్ మొదలు పెట్టారు. సీఎం రేవంత్‌ను కలిసి కాసేపు ముచ్చటించారు. మరోవైపు తనకు మంత్రి పదవి ఇవ్వాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సైతం అగ్రనేతలను కలుస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన మాజీ క్రికెటర్ అజారుద్దీన్, ఫిరోజ్ ఖాన్‌లు మైనార్టీ కోటాలో ఎమ్మెల్సీ పదవులు ఆశిస్తున్నట్టు తెలిసింది. ఇందులో భాగంగా ఢిల్లీలో రేవంత్‌ను కలిసేందుకు యమునా క్వార్టర్స్‌కు వచ్చారు. అయితే వరుస సమావేశాలతో బిజీ కారణంగా సీఎం వారిని హైదరాబాద్‌లో కలుస్తానని చెప్పినట్టు తెలిసింది.

నకిలీ హామీలు.. నకిలీ నేతలు

(మొదటి పేజీ తరువాయి)..

చేయడం లేదన్నారు. కాంగ్రెస్ నేతలు నకిలీనా? లేక వారి మాటలు నకిలీనా? అని ప్రశ్నించారు.

ఫేక్ వీడియోను గుర్తించలేని స్థితిలో బీఆర్ఎస్: సిద్ధరామయ్య

సిద్ధరామయ్య స్పందిస్తూ.. 'ఇటీవలి తెలంగాణ ఎన్నికల్లో మీరు ఎందుకు ఓడిపోయారో తెలుసా? కనీసం ఏది నిజమో, ఏది అబద్ధమో తెలుసుకునే ప్రయత్నం కూడా మీరు చేయరు కాబట్టి..'అంటూ విమర్శించారు. వైరల్ అయిన వీడియో నిజమైనది కాదని, ఎవరో ఉద్దేశపూర్వకంగా సృష్టించారని స్పష్టం చేశారు. ఫేక్, ఎడిటెడ్ వీడియోలను కూడా గుర్తించలేని స్థితిలో బీఆర్ఎస్ ఉందని ఎద్దేవా చేశారు.

మీ ఎమ్మెల్యే ప్రకటన అబద్ధమా?: కేటీఆర్

సిద్ధరామయ్య కౌంటర్‌పై బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం కన్వీనర్ క్రిషాంక్ చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ తిరిగి పోస్టు చేశారు. 'కర్ణాటకలో మీరు ఇచ్చిన ఐదు గ్యారెంటీల అమలు సాధ్యం కాదని మీ సొంత పార్టీ ఎమ్మెల్యే సదాక్చరి చేసిన ప్రకటన అబద్ధమా? బీజేపీకి బీఆర్ఎస్ బీ టీమ్ అని మీ నాయకుడు రాహుల్ ప్రచారం చేశారు. కానీ ఇక్కడ ఆ పార్టీ ముఖ్య నేతలను మేం ఓడించాం..'అని గుర్తుచేశారు.

అధికారుల ప్రజల పరస్పర సహకారంతో
జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తాం

ప్రభుత్వ శాఖల వారీగా సమీక్షలు నిర్వహిస్తాం

కాంగ్రెస్ ప్రభుత్వం అందించే పథకాలను ప్రజల వద్దకు అధికారులు తీసుకెళ్లాలి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో అధికారులు ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులదేఅని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుమ్మం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జెడ్పి చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ఎమ్మెల్యేలు మాట్లాడుతూ గత పాలకులు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడంతో ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు చేరలేక పోయాయని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వంలో వచ్చిన నాటి నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రకటించిన ప్రజా సంక్షేమ హామీలను అధికారులు ప్రజల వద్దకు తీసుకెళ్లి వారికి చేరే విధంగా జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని వారు కోరారు. దేశ అధ్యక్షులు బుధవారం అవార్డు పొందిన పోచంపల్లి గ్రామానికి సందర్శించనున్న సందర్భంగా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో అన్ని ప్రభుత్వ శాఖల పనితీరుపై సమీక్షించుకోలేకపోతున్నామని, తదుపరి జరిగే సమావేశంలో జిల్లాలోని ప్రతి ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించనున్నామని వారన్నారు. అధికారులు ప్రజా ప్రతిని ధుల మధ్య పరస్పర సహకారంతో ముందుకు వెళితేనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతాయని వారు ధీమా వ్యక్తపరిచారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం లా వంటెద్దు నిర్ణయాలు తీసుకుంటూ ప్రజలకు దూరం కామని,మా ప్రభుత్వం ప్రజల ఫ్రెండ్లీ ప్రభుత్వమన్నారు. 29 ప్రభుత్వ శాఖల అధికారులతో వచ్చే సమావేశంలో వారు సమర్పించే ప్రభుత్వ సంక్షేమ పథకాల, నిధుల సద్వినియోగంపై విడివిడిగా సమీక్షించనున్నామని వారు తెలిపారు. అసంపూర్తి పథకాలు, పూర్తి కావాల్సిన ప్రభుత్వ అభివృద్ధి పనులు, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించి జిల్లా అభివృద్ధి కోసం చేపట్టే అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నిధులు రప్పించి అభివృద్ధి పరచాపరుస్తామని వాగ్దానమా ఇచ్చారు. ఈ సమావే శాలు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ జెండాగే హనుమంత్ కొండిబా, పంచాయతీ రాజ్ అదనపు జిల్లా కలెక్టర్ జిల్లాలోని అన్ని శాఖల ఉన్నతాధికారులు, మాజీ ఎమ్మెల్యే కుడుతుల నగేష్, ఆయా మండలాధ్యక్షులు, ఎరుకల సుధాకర్ గౌడ్, నూతి రమేష్, మాజీ జెడ్పిటిసి బీరు మల్లయ్య,భువనగిరి ఎంపీపీ నిర్మల, జెడ్పిటిసి లో, పీటీసీలు ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన నూతనంగా ఎన్నికైన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలకు పూలమాలలో శాలువాలతో సన్మానించారు.

రాష్ట్రంలో కరోనా కలకలం

(మొదటి పేజీ తరువాయి)..

పడకలు, గర్భిణుల కోసం మరో 20 ప్రత్యేకంగా కేటాయించినట్లు తెలిపారు. వాతావరణంలో మార్పుల కారణంగా జర్వం, జలు బు, గొంతునొప్పి, దగ్గు, వాంతులు, విరేచనాలతో వంటి సమస్యలతో ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో రోగులకు చికిత్స అందించేందుకు ఫీవర్ ఆసుపత్రిలో ఏర్పాట్లు చేశారు. ఒక్క ఫీవర్ హాస్పిటల్‌లో మాత్రమే కాదు ఉస్మానియా, గాంధీ, నీలోఫర్ హాస్పిటల్స్‌లో కూడా వైరల్ ఫీవర్స్, దగ్గు, జలుబు, గొంతునొప్పి వంటి సమస్యలతో వచ్చే బాధితుల సంఖ్య పెరిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో దగ్గు, జలుబు, గొంతునొప్పి, జ్వరం వంటి లక్షణాలు ఉంటే ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఆస్పత్రికి వెళ్లి చికిత్స తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వృద్ధులు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా వృద్ధులతో పాటు ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారు సమూహంగా ఉన్న జనంలోకి వెళ్లకపోవడం, మాస్క్ ధరించడం మంచిదని పేర్కొంటున్నారు. ముఖ్యంగా దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న వారు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. రోగనిరోధక శక్తి పెంచేందుకు సంతులిత ఆహారం తీసుకోవాలని చెబుతున్నారు. ప్రభుత్వం తెలిపిన కొవిడ్ నియమాలను పాటించాలని సూచిస్తున్నారు. కొవిడ్ కేసులు పెరిగితే మళ్లీ టెస్టులు చేసేందుకు అధికారులు అన్ని విధాలా సిద్ధమవుతున్నారు.

స్టార్క్ రూ.24.75కోట్లు

(మొదటి పేజీ తరువాయి)..

అతడి కనీస ధర రూ.50 లక్షలు కాగా, అదే ధరకు వేలంలో అతడిని కోల్‌కతా నైట్‌రైడర్స్ ఫ్రాంచైజీ కొనుగోలు చేసింది. దక్షిణాఫ్రికా యువ కెరటం ట్రిస్టాన్ స్టబ్స్‌కు ఈసారి వేలంలో ఏమంత మంచి ధర లభించలేదు. అతడిని రూ.50 లక్షల కనీస ధరకే ఢిల్లీ క్యాపిటల్స్ చేజిక్కించుకుంది.

స్టార్క్‌కు అంత ధర ఎందుకంటే..

ఆస్ట్రేలియా లెఫ్టార్మ్ పేసర్ స్టార్క్ కనీస ధర రూ.2 కోట్లు కాగా%కొ% అతడ్ని దక్కించుకొనేందుకు కోల్‌కతా నైట్ రైడర్స్, గుజరాత్ టైటాన్స్ తీవ్రంగా పోటీపడ్డాయి. చివరికి కోల్‌కతా ఫ్రాంచైజీదే పైచేయి అయింది.
ఎలాంటి పిచ్‌పై అయినా ప్రభావవంతంగా బౌలింగ్ చేస్తాడని స్టార్క్‌కు పేరుంది.
ఆసీస్ జట్టులో స్టార్క్‌తో కలిసి ఎన్నో ఏళ్లుగా కొత్త బంతిని పంచుకుంటున్న మరో పొడగరి పేసర్ జోష్ హేజెల్ వుడ్‌ను ఇవాళ్టి వేలం తొలి దశలో ఎవరూ కొనుగోలు చేయలేదు. అతడు అన్‌సోల్డ్‌గా మిగిలిపోయాడు.

అత్యధిక ధర పలికిన ఆటగాళ్ల వివరాలు..

మిచెల్ స్టార్క్ (ఆస్ట్రేలియా) రూ.24.75కోట్లు కోల్‌కతా నైట్ రైడర్స్
ప్యాట్ కమిన్స్(ఆస్ట్రేలియా) రూ.20.5కోట్లు సన్‌రైజర్స్ హైదరాబాద్
డారిల్ మిచెల్ (న్యూజిలాండ్) రూ.14కోట్లు చెన్నై సూపర్ కింగ్స్
హర్షల్ పటేల్(భారత్) రూ.11.75కోట్లు పంజాబ్ కింగ్స్
అల్జారీ జోసెఫ్ (వెస్టిండీస్) రూ.11.50కోట్లు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు
సమీర్ రిజ్వి(భారత్) రూ.8.40కోట్లు చెన్నై సూపర్‌కింగ్స్
షారుక్ ఖాన్(భారత్) రూ.7.40కోట్లు గుజరాత్ టైటాన్స్
రొవ్‌మన్ పావెల్(వెస్టిండీస్) రూ.7.4కోట్లు ఢిల్లీ క్యాపిటల్స్
ట్రావిస్ హెడ్(ఆస్ట్రేలియా) రూ.6.80కోట్లు సన్‌రైజర్స్ హైదరాబాద్
ఉమేశ్ యాదవ్(భారత్) రూ.5.8కోట్లు గుజరాత్ టైటాన్స్
శివమ్ దూబే(భారత్) రూ.5.8కోట్లు రాజస్తాన్ రాయల్స్
గెరాల్డ్ కోయెట్జీ (దక్షిణాఫ్రికా) రూ.5.0కోట్లు ముంబై ఇండియన్స్
యశ్ దయాల్(భారత్) రూ.5.0కోట్లు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు
క్రిస్ వోక్స్ (ఇంగ్లండ్) రూ.4.2కోట్లు పంజాబ్ కింగ్స్
శార్దూల్ ఠాకూర్ (భారత్) రూ.4.0కోట్లు చెన్నై సూపర్ కింగ్స్
హ్యారీ బ్రూక్ (ఇంగ్లండ్) రూ.4.0కోట్లు ఢిల్లీక్యాపిటల్స్
సుశాంత్ మిశ్రా(భారత్) రూ.2.2కోట్లు గుజరాత్‌టైటాన్స్
రచిన్ రవీంద్ర(న్యూజిలాండ్) రూ.1.8కోట్లు చెన్నై సూపర్ కింగ్స్
కుమార్ కుషగ్ర రూ.7.20కోట్లు ఢిల్లీ క్యాపిటల్స్

ప్రభుత్వ భూమిని హంఫట్ చేసే పనిలో అక్రమార్కులు..

అప్పుడు సర్వే నెంబర్ 12 ఇప్పుడు సర్వే నెంబర్ 445 ఎలా అయ్యింది..

రెవిన్యూ అధికారులు పట్టించుకోకపోవడం దారుణం

సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

గత అక్టోబర్ 5 నెలలో రెవెన్యూ అధికారి రజినీకాంత్ తమ సిబ్బందితో కలిసి గాజులరామరంలో సర్వే నెంబర్ 12 లో ఇది ప్రభుత్వ భూమి అని హద్దులు పాతితే దాన్ని తొలగించి ఇప్పుడు సర్వే నెంబర్ 445 అని ఏకంగా ఒక డబ్బాను వేసి అంత బహిరంగంగా రాసి పెట్టడం, దాన్ని రెవిన్యూ అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. అధికారులు ఇలాగే నిర్లక్ష్యం వహిస్తే అన్ని సర్వే నంబర్లు మార్చి అధికారుల తప్పుగా చిత్రీకరించి మొత్తం ప్రభుత్వ భూమినే ఆక్రమిస్తారని వెంటనే వాటిని కూల్చివేసి స్థలంను స్వాధీన పర్చుకోవాలని డిమాండ్ చేశారు..

మరో 49 మంది ఎంపీల సస్పెన్షన్

(మొదటి పేజీ తరువాయి)..

బీజేపీ ప్రభుత్వం పట్టపగలే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని 'ఇండియా' ఫోరం ఎంపీలు అటు సభలోనూ, ఇటు సభ వెలుపలా ఆందోళన చేపట్టారు.
పార్టీలు వారీగా సస్పెండ్ అయిన ఎంపీల సంఖ్య
కాంగ్రెస్ 18, జేడీయూ 10, డీఎంకే 6, టీఎంసీ 4, ఎన్సీపీ 3, నేషనల్ కాన్ఫరెన్స్ 2, ఎస్పీ 2, ఐయూఎంఎల్ 1, ఆప్ 1, వీసీకే 1, బీఎస్పీ (పార్టీ సస్పెండ్ ఎంపీ) 1 మంగళవారం నాటి సమావేశాల్లో సస్పెండ్‌కు గురయ్యారు. స్పీకర్ ఆదేశాలు ధిక్కరించారనే పేరుతో సభ్యుల సస్పెన్షన్ కు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీన్ని మూజువాణీ ఓటుతో ఆమోదించారు. అనంతరం స్పీకర్ తన నిర్ణయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ 'సభలోకి ప్లకార్డులు తీసుకురావొద్దనే నిబంధన ఉంది. ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో వారు (ప్రతిపక్షాలనుద్దేశిస్తూ) నిరాశ చెందారు. అందుకే వారు ఇలాంటి విపరీత చర్యలకు పాల్పడుతున్నారు' అని పేర్కొన్నారు. కాగా.. లోక్‌సభలో ఇప్పటికే గతవారం 13 మందిని, సోమవారం మరో 33 మందిని సస్పెండ్ చేశారు. తాజా సంఖ్యతో కలిపి ఇప్పటి వరకు లోక్‌సభలో 95 మందిపై వేటు పడినట్లైంది. మరోవైపు రాజ్యసభలో ఇప్పటి వరకు 46 మందిని సస్పెండ్ చేశారు. దీంతో ఈ శీతాకాల సమావేశాల్లో ఇప్పటి వరకు మొత్తం 141 మంది ప్రతిపక్ష ఎంపీలపై చర్యలు తీసుకున్నట్లైంది.
ఉభయ సభలు వాయిదా : ప్రతిపక్షాల ఆందోళన నేపథ్యంలో మంగళవారం కూడా ఉభయ సభలు స్తంభించాయి. భద్రతా వైఫల్యం ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటన చేయడంతో పాటు తమ ఎంపిలపై సస్పెన్షన్ ను ఎత్తివేయాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. వెల్లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. దీంతో ఉభయ సభలు వాయిదాల పర్వం తొక్కాయి. నిమిషాల్లో సభలను వాయిదా వేశారు. మరోవైపు, సస్పెన్షన్ కు గురైన ఎంపిలు అడిగిన 27 ప్రశ్నలను లోక్‌సభ ప్రశ్నల జాబితా నుంచి తొలగించారు. ప్రతిపక్షాల ఆందోళనల మధ్యే లోక్‌సభలో మూడు బిల్లులు ఆమోదం పొందాయి. నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ చట్టం (ప్రత్యేక నిబంధనలు) రెండవ (సవరణ) బిల్లు, కేంద్ర వస్తువులు, సేవల పన్ను (రెండవ సవరణ) బిల్లు, తాత్కాలిక పన్నుల సేకరణ బిల్లు లోక్‌సభలో మూజువాణి ఓటుతో ఆమోదించారు.